## సరిహద్దుల్లోని చెక్‌పోస్టులను పరిశీలించిన అబ్జార్వర్

**న్యాల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని మండల పరిధిలోని రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు లు శనివారం ఎన్నికల అబ్జార్వార్ విజయ్‌కృష్ణ వెలన్ పరిశీలించారు. మండల పరిధిలోని జహీరాబాద్ బీదర్ రోడ్డులోని హుసెల్లి గ్రామ శివారులో, మల్గి గ్రామ శివారు లో పోలీసులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధి తమే. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని వస్తున్న వాహనాలను, సరఫరా అవుతున్న సరరు కులను అధికారులు పరిశీలిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, పోలీసు అధికారులు ఉన్నారు.


చెక్‌పోస్టులను పరిశీలిస్తున్న దృశ్యం




## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**జహీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డితో కలిసి పరిశీలించారు. నామి నేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. నిబంధనలు అమలు అయ్యేలా తగు చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను తప్పులు లేకుండా క్షుణంగా పరిశీలించాలని, చెక్ లిస్టు ఆధారంగా సరిచూసుకో వాలన్నారు. రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి, తహసీల్దార్, పోలీసు అధికారులు ఉన్నారు.


నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్ (చిత్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి)

## జిల్లాలో రెండో రోజు దాఖలైన నామినేషన్లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసన సభ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో శనివారం జిల్లాలోని సి ద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్‌లో పలువురు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో చిన్నకోడూరు మం డలం కమ్మరపల్లి గ్రామానికి చెందిన పిల్లి సాయికుమార్, సిద్దిపేట పట్టణానికి చెందిన రామకృష్ణలు స్వతంత్ర అభ ్యర్థులుగా నామి నేషన్లు దాఖలు చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు, కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో పాటు స్వతంత్ర అభ్యర్థిగా గొంది భుజంగం నామినేషన్లు దాఖలు చేశారు. హుస్నాబాద్ నుంచి కోహెడ మండలం గుండారెడ్డిపల్లికి చెందిన అనిల్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గజ్వేల్ రెండో రోజు ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు.

## గజ్వేల్‌లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్


గౌరారంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**వర్గల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** గజ్వేల్‌లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని గజ్వేల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరారంలో జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇన్‌ఛార్జి పూదరి నందన్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం మహిపాల్ యాదవ్, ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు పూదరి ప్రశాంత్‌గౌడ్, మంకి యాదగిరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించి ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం గ్రామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామంలోని ప్రజలు బోనాలతో స్వాగతం పలికారు. అనం తరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన హామీలు అన్ని బూటకమేనని అన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి కెసిఆర్ అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్నాడని, దళితబంధు పార్టీ కార్య కర్తలకే ఇచ్చుకుంటూ పేద దళితులను మోసం చేశాడని ఆరోపించా రు. ఏ గ్రామానికి వెళ్ళినా బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నా రని, గజ్వేల్‌లో బిజెపి గెలుపు ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవేందర్‌రెడ్డి, చారి, శ్రీనాథ్, శ్రీశైలం, శ్రీకాంత్, కుమార్, నవీన్, రాము, నిఖిల్, పవన్, జిల్లా, మండల పదాధికారులు, ముదిరాజ్ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

### -ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి


మర్కుక్‌లో ప్రచార రథంపై మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** గత 60 ఏళ్ళలో జరగని గ్రామాల అభివృద్ధి సిఎం కెసిఆర్ ప్రభుత్వం హయాంలో పది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెందాయని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. శనివారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంఎ పి బాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాములపర్తి, మర్కుక్, భవానందపూర్, శివారువెంకటాపూర్, కాశిరెడ్డిపల్లి, దామరకుంట గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు బోనాలు, బతుకమ్మలతో పెద్దఎత్తున స్వాగతం తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది మూడవసారి ముఖ్య మంత్రి కావాలంటే ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. లక్ష మెజార్టీయే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గ్రామాల్లో గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ఓటు అడగాలని సూచించారు. ప్రజలు బిఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని, లక్ష మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నాచారం మాజీ చైర్మన్ హరిపంతులు, బిసిసెల్ మండల అధ్యక్షు డు మేకల కనక య్య, తుమ్మల కనకయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కృష్ణయా దవ్, సర్పంచ్‌లు భాస్కర్, నాగరాజు, మంజుల నర్సింలు, గాయ త్రి బాల్‌నర్సయ్య, ఎంపిటిసిలు నరేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్, భాగ్యబిక్షపతి, మం జుల శ్రీరామ్, లక్ష్మి రాములుగౌడ్, మాధవి రాజిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు రాందాస్ గౌడ్, ప్రవీణ్‌చారి, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అజయ్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించాలి: జిల్లా ఎస్‌పి రూపేష్

**సంగారెడ్డి టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త:** అధికారులు సమయ పాలన విధిగా పాటించాలని, తమకు కేటాయించిన పనులను అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా ఎస్‌పి సిహెచ్ చెన్నూరి రూపేష్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో ఎస్‌పి ముఖాముఖి నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ డిపిఓ, డిఎసి ఆర్‌బి, ఐటి సెల్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్, తదితర వింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. తమకు కేటాయించిన పనులు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలన్నా రు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అడిని సమాచారాన్ని వెంటనే అందించేలా ఉండాలని వివరించారు. అత్యా దునిక సాంకేతికత అందుబాటులో ఉన్న ఈ తరుణంలో సిబ్బంది ప్రతి విషయంపై అవగాహన కల్గి ఉండాలన్నార. కంప్యూటర్‌పై పట్టు సాదించి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి, ఇన్స్‌పెక్టర్, రమేష్, అధికారులు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీనీ నమ్మితే నట్టేట్లో మునిగినట్లే..

### బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం...
### రామాయంపేటలో గులాబీజెండా ఎగురవేస్తాం
### మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి వెల్లడి


ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న పద్మ

**రామాయంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీనీ నమ్మితే నట్టేట్లో మునిగినట్లు అవుతుం దని, బీఆర్ఎస్‌కి ఓటేస్తే అభివృద్ధి బాటలో నడుస్తామని, ఉద్యమాల పురిటిగడ్డ మెదక్‌లో ఎగిరేది గులాబీ జెండా యేనని మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మాదే వేందర్‌రెడ్డి అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధి లోని గొల్పర్తి, కోమటిపల్లి, కోమటిపల్లి తండా, రామా యంపేట తండాలో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బోనాలు, డప్పు చప్పుల్ల తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో మెదక్‌తో పాటు రామా యంపేట పట్టణం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందు తుందని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల ద్వారా రూ.45 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశా ల, రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెపుతూ ప్రజలను మోసం చేస్తుందని ఆ పార్టీ చెప్పే మాయమాటలకు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షే మ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నా రు. పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు పెళ్లిళ్లు చేయడం భారంగా మారుతుందని గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటునట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పి స్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చే రూ.2 వేల పెన్షన్‌లో రూ.1100లు గ్యాస్ సిలిండర్‌కి పోతున్నాయని ఆలోచించి గ్యాస్ సిలిండర్ ధరను రూ.400లకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వ మని, రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు ఇస్తే చాలు అంటుండగా, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు నిలిపి వేయా లని అంటున్నాడని ఆరోపించారు. డ్వాక్రా మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి పథకం తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో రామా యంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పిఎసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ గజ వాడ నాగరాజు గుప్త, ఎఎంసీ మాజీ చైర్మెన్ సరాఫ్ యా దగిరి, కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె. అహ్మద్, పాతూరి ప్రభావతి, కౌన్సిలర్‌లు దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చంద్రపు శోభకొండల్‌రెడ్డి, బొర్ర అనిల్‌కుమార్, మల్యాల కవితా కిషన్, దేవుని జయ రాజు, చిలుక గంగాధర్, మహంకాళి దేవస్థానం పాలకమండలి సభ్యులు మర్కు దత్తుసాగర్, చింతల రాములు, నాయకులు చింతల యాద గిరి, సరాఫ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నర్సారెడ్డి

## గజ్వేల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి ప్రచారం

**గజ్వేల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గజ్వే ల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి శనివారం గజ్వేల్ పట్టణంలో మొదటి రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుప డుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పనిచే స్తుందని, సిఎం కెసిఆర్ పది సంవత్సరాల కాలంలో పేద ప్రజల పొట్ట కొట్టారన్నారు. ఇళ్ళులేని నిరుపేదలకు 5వేల డబు ల్ బెడ్‌రూం ఇళ్ళు కట్టిస్తానని మాట ఇచ్చి మరిచిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సిఎం కెసిఆర్‌ను ప్రజలు ఎవరూ నమ్మడంలేదని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ది చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. ఆయన వెంట రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, గుండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ అభివృద్ధి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమైంది

### లక్ష ఓట్ల మెజార్టీతో కెసిఆర్‌ను గెలిపిస్తాం
### -మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి

**గజ్వేల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమైందని, గతం లో ఎన్నడూ లేనివిధంగా మున్సిపాలిటీని వేల కోట్లతో అభివృ ద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే అని మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధి లోని 3, 7, 14 వార్డుల్లో సమావేశాలను నిర్వహించారు. మొ దటగా 7వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు నరేష్, 3వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య, వార్డు అధ్యక్షుడు మల్లేశం, 14వ వార్డులో కౌన్సిలర్ అల్వాల బాలేష్, వార్డు అధ్యక్షుడు శేఖర్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడా రు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. నా భూతో నా భవిష్యత్ అనే విధంగా అభివృద్ధి జరిగిందని, అభివృద్ధిలో 50 సంవత్స రాలు ముందుకు పోయిందని, గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి చేస్తే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నా రన్నారు. దేశంలోనే గజ్వేల్‌ను ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దార న్నారు. ముచ్చటగా మూడోసారి సిఎం కెసిఆర్‌ను గెలిపించుకు నేందుకు అందరూ కృషి చేయాలన్నారు. దేశం మొత్తం కెసిఆర్ గెలుపు కోసం చూస్తుందని, కెసిఆర్ గెలుపును ఎవరూ ఆపలే రన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొ ద్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టాల శ్రీను, ఆకుల దేవేందర్, కొట్టాల యాదగిరి, కల్యాణ్‌కార్ శ్రీనివాస్, ఎండి.షరీఫ్, గోపాల్‌రెడ్డి, ఆర్‌కె.శ్రీను, లక్ష్మణ్, యూత్ ఉపా ధ్యక్షుడు మర్రి స్వామి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లేశం, గుండు మల్లేశం, దాసు, ఎల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మేధావుల ఫోరమా...కాంగ్రెస్ అధికార సంఘమా...!?

### ఎన్నికల వేళ ప్రజా సమస్యలు గుర్తుకు వచ్చాయా...
### పదవులు అనుభవించినప్పుడు సమస్యలు గుర్తులేదా...?
### మేధావుల సంఘం పేరుతో హుస్నాబాద్‌కు వస్తున్న నేతలపై బిఆర్ఎస్ నేతల ధ్వజం...

**హుస్నాబాద్,నవంబరు4,ప్రభాతవార్త :** మేధావుల సంఘం పేరుతో తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిటి మాజీ సభ్యులు కవ్వ లక్ష్మారెడ్డి,ఉన్నత విద్యాశాఖ మండలి మాజీ చైర్మెన్ పాపిరెడ్డిలు హుస్నాబాద్‌లో నేడు(ఆదివారం) పర్యటించడాన్ని బిఆర్ఎస్ నాయకులు ఖండించారు.శనివారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అనిత్రశ్రీనివాస్‌రెడ్డి,ఎఎంసి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ అన్వర్,మండల పార్టీ అధ్యక్షులు వంగ వెంకటరామిరెడ్డిలతో పాటు నాయకులు మాట్లాడుతూ మేధావుల పేరుతో పదవులు సీఎం కెసిఆర్ చలవతో అనుభవించిన వారే నేడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.వారు పదవిలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదని,నేడు పదవులు లేకపోవడంతో సమస్యలు గుర్తుకు వస్తున్నాయా అన్నారు.మేధావులు మేధావులు అని చెప్పుకోరని వారిని ప్రజలే గుర్తించి మేదావులనాలన్నారు.వీరు స్వయంప్రకటిత మేధావులుగా చలామని అవుతున్నారని విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం పని చేస్తుంటే దాన్ని ఒప్పుకోకుండా కేవలం కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేందుకు ఈ సమావేశం పెడుతున్నారని,దీనిని మేధావుల సంఘం అని కాకుండా కాంగ్రెస్ అనుభంద సంఘం అని పిలుచుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య,యిళా అధ్యక్షురాలు పుష్ప,కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవిరవిందర్,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,కోఆప్షన్ సభ్యులు అయూబ్,యూత్ నాయకులు గందె చిరంజీవి,డాక్టర్ రవి,విజయ్‌భాస్కర్,సారయ్య,శ్రీనివాస్‌రెడ్డి,స్వరూపతో పాటు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### ఎన్నికల వ్యయపరిశీలకులు వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయపరిశీలకులు వెంకటేష్

**హుస్నాబాద్,నవంబరు4,ప్రభాతవార్త :** వచ్చే శాసనసభ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల వ్యయపరిశీలకులు వెంకటేష్ అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ సమీకృత భవన సముదాయాన్ని మొదటి సారి సందర్శించిన ఆయన ఎంసిసి,ఎఫ్ఎస్‌టివి,విఎస్‌టి,వివిటి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రూట్ నెంబర్లు 6,9,14లలో సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించామని,ఆ రూట్లలో ప్రత్యేక నిఘాతో పాటు పటిష్టబందోబస్ట్ ఏర్పాటు చేయాలన్నారు.సమస్యలు వచ్చిన ప్రాంతాల్లో అధికా రులు వీడియో రికార్డు చేసి రిటర్నింగ్ అధికారులకు పంపిచాలని సూచించారు. ప్రతీ అధికారి సమ విధులు సక్రమంగా నిర్వహిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేం దుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి,హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్,తహశీల్దార్ రవిందర్‌రెడ్డి,డిప్యూటి తహశీల్దార్ సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే స్వతంత్ర్య అభ్యర్థిగా ఒక్క నామినేషన్

శనివారం రోజున హుస్నాబాద్ శాసనసభ్యులుగా పోటీ చేసేందుకు ఒక్క నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల అధికారి బెన్‌షాలోమ్ తెలిపారు.కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనిల్‌రెడ్డి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసేందుకు నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి!

### కేసిఆర్ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష
### యువత ఆత్మీయ సమ్మేళనంలో మంజుశ్రీజైపాల్‌రెడ్డి

**జోగిపేట, నవంబర్ 04, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరు గుతున్న అభివృద్ధిసంక్షేమ కార్రక్రమాలను విస్తృతంగా గ్రామాల్లోకి తీసుకెళ్లి, వాటిపై అవగాహన కల్పించి ప్రతిఒ క్కరు బిఆర్ఎస్‌వైపు ఆకర్షితులయ్యేలా చూడాల్సిన బాధ్య త యువతదేనని యువత ఆత్మీయ సమ్మేళనంలో మంజు శ్రీజైపాల్‌రెడ్డిఅన్నారు. శనివారంనాడు టిఆర్ఎస్ ఆధ్వర్యం లో అందోలు శివారులోని ఫంక్షన్‌హాలులో నిర్వహించిన యువత ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. కేసి ఆర్ హయాంలో బృహత్తరమైన ఫథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. యువత తలచుకుంటే ఎంతటి సాహసోపేతమైన కార్యక్రమాలనైనా సాధించగలు గుతారని, తెలంగాణ రాష్ట్రసాధనలో యువత పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. మరి రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తు న్నారని, అందుకని మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు అవాకాశం ఇవ్వాలని కోరారు. మన ప్రభుత్వం రావాలంటే ఈ నెలరోజులపాటు యువత గ్రామాల్లో తమశాయశక్తులా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట్లో మునిగినట్లే అవుతుందని విమర్శించారు. అంతకుముందు ట్రేడ్‌కార్పోరేషన్ ఛైర్మెన్ మఠం బిక్షపతి, కార్పోరేషన్ ఛైర్మెన్లు క్రిష్యాంక్, గెల్లుశ్రీనివాస్‌యాదవ్‌లు మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిసంక్షేమ పథకాలనే తమను గెలిపిస్తాయని, అయితే మనం ఏమరపాటుగా ఉండకుండా బిఆర్ఎస్ చేస్తు న్న కార్యక్రమాలను గ్రామస్తులు క్షుణ్ణంగా వివరించాలని కోరారు. అంతకుముందు మండల పరిధిలోని డాకూరు గ్రామం నుంచి అందోలు శివారులోని ఫంక్షన్‌హాలు వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రచారరథంలో అందరికీ అభివాదం చేస్తూ తనను మరోసారి ఆశీర్వదిం చాలని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ వేడుకున్నారు. యు వగర్జన సందర్భంగా జోగిపేట నుంచి అందోలు వరకు గులాబి జెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, డిసిఎం ఎస్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, రేణుకా ఎల్లమ్మ ఎత్తిపోతల పథకం ఛైర్మెన్ లింగాగౌడ్, పార్టీకి చెందిన ఎంపిపిలు, జడ్పీటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలతోపాటు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


బైకు ర్యాలీలో అభివాదం చేస్తున్న అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

### అర్ధంతరంగా ముగిసిన ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన యువత కొంతసేపుగా కూర్చున్నప్పటికీ గంటసేపటి అనంతరం ఒక్కొక్కరుగా ఖాళీఅవటం ఆరంభించారు. ఈ సందర్భంలో అప్పటికే పలువురు వక్తల ప్రసంగాలు అవగా, కార్పోరేషన్ ఛైర్మెన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ప్రసంగం కొనసాగుతుండగా ఒక్కసారిగా వచ్చిన యువకులు లేచివెళ్లటం కనిపించింది. దీంతో వారిని సమావేశం ముగిసేంతవరకూ ఉండాలని పలుమార్లు కోరినప్పటికీ ఏమాత్రం ఫలితంలేకుండా పోయింది. సమావేశానికి విచ్చేసినవారు ఖాళీ అయ్యే పరిస్థితి కనిపించటంతో ఇంకా ముఖ్య అతిథులు మాట్లాడా ల్సి ఉన్నప్పటికీ సభకు విచ్చేసిన యువతకు ధన్యవాదాలు తెలిపి సమావేశాన్ని ముగించారు.

## 1.60లక్షల నగదు స్వాధీనం

**పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నార్సింగి గ్రామ శివారులోని దారిదేవుడి శివాలయం పరిసరాల్లో శనివారం నిర్వహించిన తనిఖీల్లో 1 లక్ష 60 వేల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఓ ట్రాలీ ఆటోలో తరలిస్తున్న నగదును పట్టుకున్నట్లు ఎస్ఐ మహిపా ల్‌రెడ్డి తెలిపారు. టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాట్ల రాజు టేక్మాల్‌లో నిర్వహించే వారాంతపు సంతో తన మేకలను అమ్ముకుని వస్తున్న తరుణంలో పట్టుకు నానమని, మేకలను అమ్మిన రశీదులు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా గ్రీవియన్స్ ఎలక్షన్ సెల్‌కు అప్పగించనున్నట్లు వివరిం చారు. 50వేల రూపాయలకు మించి నగదును తీసుకుపోతే విధిగా సంబందిత పత్రలు అందుబాటులో ఉంచుకోవాలని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి వివరించారు.


నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

## అందోలు అసెంబ్లీకి రెండు నామినేషన్లు


నామినేషన్ సమర్పిస్తున్న బేగరి ఆమోస్

**జోగిపేట, నవంబర్ 04, ప్రభాతవార్త:** అందోలు అసెంబ్లీ నియో జకవర్గానిఇ గురువారం రెండు నామినేషన్లు దాఖల య్యాయి. ఇద్దరుకూడా స్వతంత్ర అభ్యర్థులు గా నామినేషన్లు వేసిన ట్లు ఆర్వో పాండు తెలిపారు.వట్‌పల్లి మండలం గొర్రెక ల్‌కు చెందిన బేగర్ ఆమోస్, పోతుల బోగుడకు చెందిన బక్క మల్లేశంలు స్వతంత్ర అభ్యర్థులుగా నామినే షన్లు వేశారు. దీంతో గురువారంనాటిని ముగ్గురు నామినేషన్లు వేయగా, ముగ్గురుకూడా స్వతంత్ర అభ్యర్థులే.



నామినేషన్ సమర్పిస్తున్న బక్కమల్లేశం

## ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నామినేషన్ వేసేందుకు దరఖాస్తులు తీసుకున్న నిర్వాసితులు

**హుస్నాబాద్‌రూరల్,నవంబరు4,ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్క న్నపేట మండలం గౌరవెల్లి రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు సరైన పరిహారం అందించకుండా పోలీస్ ప్రహారమధ్య ప్రాజెక్టును పూర్తి చేసి నిర్వాసితులపై అక్ర మంగా కేసులు పెట్టి తమను ఎమ్మెల్యే జైలుకు పంపిచారని ఆరోపిస్తూ ఆయనకు వ్యతి రేకంగా నామినేషన్లు వేసేందుకు 20 మంది నిర్వాసితులు శనివారం రోజున హుస్నాబాద్ సమీకృత భవన కార్యాలయ సముదాయంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి వద్ద తీసుకున్నట్లు తెలిపారు.ఈ నామినేషన్ పత్రాలు తీసుకున్న వారిలో అజ్మీర సంపత్, రాగి శ్రీనివాస్,రమణారెడ్డి,బద్దం రాజిరెడ్డి,భూక్య రమేష్,మహేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వినయ్, రాజు, బైరి శ్రీనివాస్‌అజయ్,బాలయ్య, రవి,సంపత్,రాంబాబు ఉన్నారు.



నర్సాపూర్‌లోని ఆర్ఓ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులు

## ఆర్ఓ కార్యాలయం పరిశీలన

**నర్సాపూర్, నవంబర్ 4.ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలోని ఆర్ఓ కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు.సాధారణ ఎన్నికల నియమావళి లో బాగంగా శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించడం జరిగింది. ఈసందర్బంగా ఆయన ఆర్ఓ కార్యాలయంలో ఉన్న వసతులను, సదుపాయాలను ఏర్పాట్లను నామినేసన్ వేసే అభ్యర్థుల యొక్క వివరాలు నమోదు చేసే రికార్డులను పరిశీలించారు.అభ్యర్థి నామినేషన్ వేసే సమయంలో అధికారులు జాగ్రత్తగా నామినేషన్ పత్రాలను చూడాలని అధికారులకు సూచించారు.ఈ సందర్బంగా వారికి తగిన సలహాలను, సూచనలను ఇవ్వడం జరిగంది.ఈసిఐ మార్గదర్శకాలు, నిభందనలు సక్ర మంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.అభ్యర్థులు సమర్పించే నామినేసన్ పత్రాలను తప్పులు లేకుండా చెక్ లీస్ట్ ఆదారంగా సరి చూసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలోఆర్ఓ శ్రీనివాసులు , ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాళ్లకల్ ముదిరాజ్ సంఘం నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మనోహరాబాద్, నవంబర్4 ప్రభాతవార్త:**
మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ (కరాటే), సత్యనారాయణ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్‌లు శనివారం ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మనోహరా బాద్ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## సునితారెడ్డికి మద్ధతుగా కలిగిన గులాబీ దండు



సికింద్లాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**శివ్వంపేట, నవంబర్4 ప్రభాతవార్త:**
సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహాయ సహకారాలతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వాకిటి సునితా లక్ష్మారెడ్డికి మద్ధతుగా శివ్వంపేట మండల గులాబీ పార్టీ నేతలు ఏకతాటిగా సాగుతూ మండలంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణాగౌడ్ ఆధ్వర్యంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులు నాగేశ్వర్‌రావు, లాయక్, బానోత్ రవినాయక్, వాకిటి హనుమంతరెడ్డి, తూము కృష్ణారావు, గూడూరి యాదాగౌడ్, మర్రి మహేందర్‌రెడ్డి, సిల్వేరి వీరేశం, బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితర నేతలంతా కలిసి సునితారెడ్డికి మద్ధతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, భిక్షపతిరెడి, వేణుగోపాల్‌రెడ్డి, వాకిటి వీరారెడ్డి, బోళ్ల ఆంజనేయులు, మాలోత్ మదన్ నాయక్, రాంచంద్రంగౌడ్, సూర్యం చౌహాన్ తదితరులు ప్రచారం నిర్వహించడం జరిగింది.

## పిల్లుట్లలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, నవంబర్4 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఇటీవల మరణించిన పిల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త శుక్రవారం బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. శ్రీనివాస్ కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. మహేష్‌గుప్త మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆర్థిక సహాయం అందించిన జెడ్పీటీసీ మహేష్‌గుప్తకు పిల్లుట్ల బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులు పిల్లి కృష్ణ, బబ్బూరి వెంకటేష్ యాదవ్, డాక్టర్ సంద్ర సుదర్శన్, గ్రామ కమిటీ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులు పిల్లి శివకుమార్, పెద్దపులి ఆంజనేయులు, గుర్రాల నర్సింలు, పిల్లి మధు, రవి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -చిన్నఘనపూర్ పీఏసీఎస్ చైర్మన్ నాగయ్య



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్4 ప్రభాతవార్త:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్ధతు ధర పొందాలని చిన్నఘనపూర్ పీఏసీఎస్ చైర్మన్ నాగయ్య అన్నారు. శనివారం కొల్చారం మండలంలోని చిన్నఘనపూర్ గ్రామ శివారులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వరి ధాన్యాన్ని తూకం వేశారు. ఈ సందర్భంగా చిన్నఘనపూర్ పీఏసీఎస్ చైర్మన్ నాగయ్య మాట్లాడుతూ ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2,203, బీ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,183 ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్ధతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని కల్లాల వద్ద ఆరబెట్టుకొని తేమ శాతం, తాలు లేకుండా కొనుగోలు కేంద్రాని తీసుకొచ్చి మద్ధతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సోమ నర్సింలు, మల్లేశం, మధుసూదన్‌రెడ్డి, కొమ్ముల విఠల్, గిరిగల్ల మల్లేష్, పుల్లబోయిన నాగరాజు, సీఈవో కృష్ణ, రైతులు తదితరులు ఉన్నారు.



గూడెం మహిపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

## తెలంగాణ పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు

**పటాన్‌చెరు,నవంబర్ 4,ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఏర్పడినంతరం పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు శ్రీకారం చుటిట ఇటు యజమాన్యాలకు అటు కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో గత ప్రభుత్వాల హాయాంలో నిత్యం లాకౌట్లు, విద్యుత్ కోసం ధర్నాలతో పారిశ్రామిక రంగం దినదిన ఒడంగా ఉండేదని, నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పరిశ్రమ మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ, కార్మికులు ఓవర్ టైం చేస్తూ ఆనందంగా ఉంటున్నారని అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన చిన్న తరహా పరిశ్రమల సమాఖ్య ఆత్మీయ సమ్మేళనానికి జీఎంఆర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ కార్మిక రంగం నుండి వచ్చిన తాను కార్మికుల సమస్యలు, పరిశ్రమ యజమాన్యాలు ఎదుర్కొనే సమస్యలకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ప్రధానంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమలపై ఆదారపడి వేలాది మంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ పారిశ్రామిక వరంగల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి వేల కోట్ల రుపాయల నిధులు అందించడంతో పాటు సులభతర అనుమతుల ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. రుపాయి లంచం లేకుండా పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు జారీ చేస్తున్నారని తెలిపారు. దీని మూలంగా పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలు ముందుకు వస్తున్నారని యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతు న్నాయని తెలిపారు. పటాన్‌చెరులో చిన్నతరహా పరిశ్రమలు కోసం టీఎస్ఐఐసీ ద్వారా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు చిన్నతరహా పరిశ్రమల సమాఖ్య ఎమ్మెల్యే జీఎంఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరెటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ కురుమ, శ్రీధర్ చారి, అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, సింహాద్రితదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**పటాన్‌చెరు,నవంబర్ 4,ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బిజెపి పార్టీ కౌన్సిలర్లు సాయి కిరణ్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు రంగారెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ యాదవ్, ఉదయ్,పవన్ యాదవ్ తదితరులు మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేసత్యనారాయణ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మతతత్వ నినాదమే ఎజెండాగా ముందుకు సాగుతున్న బిజెపికి డిపాజిట్లు సైతం దక్కబోవని అన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కులగనను చేపట్టకుండా తెలంగాణలో అధికారంలోకి వస్తే కులగనన చేపడుతామంటూ మోసపూరిత మాట్లాడటం వారి పార్టీకే చెల్లిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి కేటాయించే నిధులతో పాటు మెడికల్ కళాశాల కేటాయింపుల్లోనూ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, సతీష్ బాలమణి రత్నం,బీరప్ప, శైలజ,పుండరీకం పాల్గోన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు కరువైన చిత్తశుద్ధి

### -చెరుకు బకాయిలు వెంటనే విడుదల చేయాలి
### -మాజీ మంత్రి డాక్టర్ ఆగం చంద్రశేఖర్



ట్రైడెంట్ కర్మాగారం వద్ద రైతులు, కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

**జహీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావుకు చిత్తశుద్ధి ఉంటే చెరుకు రైతుల బకాయి డబ్బులను వెంటనే ఇప్పించాలని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోటి ట్రైడెంట్ చక్కర కర్మాగారం వద్ద శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి చెరుకు రైతులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికులకు సరైన రీతిలో వేతనాలు అందించక, రైతులకు బకాయిలు చెల్లించకుండా ఉన్న కర్మాగార యాజమాన్యంపై ప్రభుత్వానికి ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు. గ్రామాలకు ఓట్లు అడిగేందుకు వచ్చిన బిఆర్ఎస్ నాయకులకు చెరుకు బిల్లుల విషయాన్ని తీసుకువచ్చి నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బకాయి చెరుకు బిల్లులను ఇప్పస్తామన్నారు. కర్మాగారం భూములు అమ్ముకునేందుకు రియల్ వ్యాపారులతో చేతులు కలిపానని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి, కొత్తూర్(బి) సర్పంచ్ జగన్మోహన్, నాయకులు, చెరుకు రైతులు, కర్మాగారం కార్మికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

**చిన్నశంకరంపేట,నవంబర్ 4,ప్రభాతవార్త:**
మెదక్‌లో గెలిచేది కాంగ్రెస్ మాత్రమే అని పట్టణ సర్పంచి రాజిరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డిలు అన్నారు. శనివారం నాడు మండల పరిధి మడూర్,చెన్నాయిపల్లి, రామాయపల్లి గ్రామాలలో మైనంపల్లి రోహిత్ గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని వారు కోరారు. ఎమ్మెల్యే నియోజవర్గానికి చేసిందేమి లేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీమన్నారాయణరెడ్డి,గంగా నరేందర్,జనార్ధన్, బందెల సాయిలు, రామచంద్రం తదితరులు పాల్గోన్నారు.



రామాయపల్లిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి

## ఒక నెల రోజులు ఓపిక పట్టండి.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

### -కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం, నవంబర్4 ప్రభాతవార్త:**
ఒక నెల రోజులు ఓపిక పట్టండి.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, పేదల కష్టాలన్నీ తీరుతాయని, దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ పథకాలు అంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంతో పాటు మండలంలోని రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్లిపల్లి, వెంకటాపూర్, వసురాం తండా, అంసానిపల్లి, పోతిరెడ్డిపల్లి, నాయిని జలాల్‌పూర్, నాయిని జలాల్‌పూర్ తండా, కొంగోడ్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కొల్చారం గ్రామంలోని షేక్ షబోద్దీన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థలు నిర్వహించారు. అనంతరం వసురాం తండాలో సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులు రాజిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజిరెడ్డి ప్రచారానికి ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చింది. అడుగడుగునా జనం రాజిరెడ్డి ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు. అంతకుముందు కొల్చారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతు రుణ మాఫీ, దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ, మైనార్టీ బంధు అంటూ పేద ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, సుహాసినిరెడ్డి, ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, నాయకులు శేఖర్‌రెడ్డి, రూప్లా నాయక్, జనార్ధన్‌రెడ్డి, అంజాగౌడ్, గొండ కృష్ణ, ఆగంగౌడ్, కొల్చారం మాజీ సర్పంచి ఆశన్నగారి శ్రీశైలం, రమేష్ నాయక్, అక్రమ్, మధుసూదన్‌రెడ్డి, పట్లోరి అనిల్, విఠల్‌గౌడ్, అంజాగౌడ్, ప్రభాకర్, రమేష్, ప్రవీణ్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, అల్లి చందు, అనిల్, మహేందర్‌రెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచి వెంకటేశం, మురళీధర్ పంతులు, తదితరులు ఉన్నారు.

## ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం, నవంబర్4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు, మహిళలు భారీ సంఖ్యలో ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్‌లు కండువాలు కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, సుహాసినిరెడ్డి, ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, నాయకులు శేఖర్‌రెడ్డి, రూప్లా నాయక్, జనార్ధన్‌రెడ్డి, అంజాగౌడ్, గొండ కృష్ణ, కొల్చారం మాజీ సర్పంచి ఆశన్నగారి శ్రీశైలం, ఆగంగౌడ్, రమేష్ నాయక్, అక్రమ్, మధుసూదన్‌రెడ్డి, పట్లోరి అనిల్, విఠల్‌గౌడ్, అంజాగౌడ్, ప్రభాకర్, రమేష్, ప్రవీణ్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, అల్లి చందు, అనిల్, మహేందర్‌రెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచి వెంకటేశం, మురళీధర్ పంతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్, బిజెపిలను నమ్మి మోసపోవద్దు

### -డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



అచ్చాయిపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న బట్టు అంజిరెడ్డి

**ములుగు, నవంబర్ 4 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్, బిజెపి పార్టీలు తోడు దొంగలని, ప్రజలు ఆ పార్టీలను నమ్మి మోసపోవద్దని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ములుగు మండలం అచ్చాయిపల్లి గ్రామంలో సర్పంచ్ రామచంద్రం, ఉపసర్పంచ్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, మైనార్టీ రాష్ట్ర యూత్ విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీంలు మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు చెప్పే మాటలు, హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, గ్రామాల్లోని ప్రజలు అభివృద్ధి చేసే పార్టీకి పట్టం కడతారని అన్నారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని, గ్యారంటీ లేని పార్టీలకు ఓటు వేసి నష్టపోవద్దన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.400లకే గ్యాస్, రూ.15 లక్షల ఆరోగ్య బీమా, రైతుబంధు రూ.16వేలు అందించడం జరుగుతుందన్నారు. మనమంతా కెసిఆర్‌కు అండగా ఉండి ములుగు మండలం నుండి భారీ మెజార్టీ అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోదూరు భూపాల్‌రెడ్డి, రైతు సమితి మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, ఎంపిటిసి నవ్యశ్రీ రాజేందర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్‌గుప్త, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బాపురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు చికెన్ బాల్‌రెడ్డి, కుమ్మరి బాలరాజు, బూర్గుపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ప్రాధాన్యతపై అవగాహన

**చిన్నశంకరంపేట,నవంబర్ 4,ప్రభాతవార్త:** మండల పరిధి మడూర్,వెంకట్‌రావుపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు ప్రాధాన్యతపై ఆవగాహన కల్పించారు. పాటల రూపంలో ఓటు ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. ఓటు విలువను తెలియజేస్తూ కళా బృంద సభ్యులు పాటలు,ఆటల రూపంలో ఇచ్చిన ప్రదర్శనను గ్రామస్తులు తిలకించారు. ఓటును కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళా బృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గోన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న రాంపూర్ గ్రామ సర్పంచి పట్లోరి రామ్‌రెడ్డి

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్ముకున్నందుకు నాకు తగిన బుద్ధి చెప్పారు

### బీఆర్ఎస్‌కు రాంపూర్ సర్పంచి రామ్‌రెడ్డి రాజీనామా.. కాంగ్రెస్‌లో చేరిక

**కొల్చారం, నవంబర్4 ప్రభాతవార్త:** నాపై నమ్మకం ఉంచి సర్పంచిగా గెలిపించారు.. గ్రామానికి గానీ, గ్రామ ప్రజలకు గానీ న్యాయం చేయలేక పోయా.. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్ముకున్నందుకు తగిన బుద్ధి చెప్పారు.. విధానాలు నచ్చక బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు కొల్చారం మండలం రాంపూర్ గ్రామ సర్పంచి పట్లోరి రామ్‌రెడ్డి అన్నారు. శనివారం రామ్‌రెడ్డి రాంపూర్ గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మీద నమ్మకంతో ఇన్ని రోజులు పార్టీలో ఉన్నానని, పార్టీలో ఆయనకే సముచిత స్థానం లేనప్పుడు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రామ్‌రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. తన నాలుగు సంవత్సరాల పది నెలల పదవి కాలంలో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగలేదన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని, అలాగే ప్రయాణికులు నిల్చోవడానికి బస్టాండ్ సైతం గ్రామంలో లేదని, తన రాంపూర్ గ్రామం నుండే వందల కిలోమీటర్లు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం కోసం మట్టి, కంకర సరఫరా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## మెదక్ పట్టణం తెలంగాణ రాకముందు, వచ్చాక ఎలా ఉందో చూసి ఓటు వేయండి

### -మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

**మెదక్ అర్బన్, నవంబర్4 ప్రభాతవార్త:**
మెదక్ పట్టణం తెలంగాణ రాకముందు, వచ్చాక ఎలా ఉందో చూసి ఓటు వేయండని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ప్రజలను కోరారు. శనివారం గడపగడపకు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ కార్యకర్తలతో కలిసి 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ స్థానానికి ఇందిరాగాంధీ ప్రాతినిథ్యం వహించినప్పటికీ మెదక్‌కు జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు ప్రజల సౌలభ్యం కోసం చిరకాల వాంఛ అయిన మెదక్ జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. మెదక్ రైల్వే, మిషన్ భగీరథ ద్వారా మంచినీరు, ప్రతి వార్డులో చెత్త లేకుండా పర్యవేక్షించడమే కాకుండా చెట్ల పెంపకంపై దృష్టి సారించామన్నారు. రైతుబంధు, రైతుభీమా పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అన్ని పింఛన్లు పెంచుకున్నామని, మెదక్ పట్టణంలోని ప్రసూతి ఆసుపత్రి నిర్మించి కార్పోరేట్ వైద్యం అందిస్తున్నట్లు వివరించారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలను ప్రజలను నమ్మే స్థితిలో లేరని, మూడవ సారి పద్మాదేవేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతల నర్సింలు, ప్రభురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో మూడోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయం

### ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

**నర్సాపూర్, నవంబర్ 4.ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు.శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా మండల పరిధిలోని తుజాల్‌పూర్, తిర్మలాపూర్, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి, బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి కి తుజాల్‌పూర్ గ్రామంలో డప్పుచప్పుళ్ళతో ఘన స్వాగతం పలుకగా బ్రాహ్మణపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభిమానులు నృత్యాలు చేస్తు స్వాగతం పలికారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాలను అందించిందన్నారు. ఈమేరకు పించన్‌లు రైతుభందు, రైతుభీమా కళ్యాణలక్ష్మి వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల్లో విశ్వాసం చూరగొన్నదని అన్నారు.దీంతో ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలే బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపిస్తాయన్నారు. ఈ మేరకు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మూడవ సారి గెలిచి కెసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి కాగలదన్నాధీమాను ఆయన వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో ప్రజలకు మరింత అభివృద్ధికి తొడ్పడుతుందన్నారు. ఈమేరకు నర్సాపూర్ నుండి సునీతారెడ్డి బిఆర్ఎస్అభ్యర్థిగా నిలబడినందున కారు గుర్తుకు ఓటు వేసి ఆమెను భారీ మెజార్టీతో గెలిపించాలని మదన్‌రెడ్డి కోరారు. అనంతరం బిఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంభం ఆనందంగా ఉండాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని అన్నారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే కెసిఆర్ భీమా ఇంటికి ధీమా, అన్నపూర్ణ ఫథకం,5 వేల ఆసరాపించన్‌లు, దివ్యాంగులకు 6 వేలు, రైతుబంధు 16 వేలకు పెంపు, కెసిఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద 5 లక్షలుంటే 15 లక్షలు , సౌభాగ్యలక్ష్మి 3 వేలు మహిళలకు జీవనభృతి, గ్యాస్‌సిలిండర్ 4 వందలకు, ప్రతి మహిళా సొంతంటి కల కోసం 3 లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30 న జరుగబోయే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి నైన సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి బాబ్యానాయక్,మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, రాష్ట్ర నాయకులు ఫైడి శ్రీదర్‌గుప్త, పిఏ సిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, మాజీ ఎంపిపి లలిత నర్సింగ్‌నాయక్, నాయకులు సత్యంగౌడ్, వైస్ ఎంపిపి నర్సింగరావు,పంబళ్ళ బిక్షపతి, నాగేశ్, కృపాచారి, సర్పంచ్‌లు శ్రీనాములు, కరుణాకర్, సేనాధిపతి, బోయిని కృష్ణ,కవితారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ మండలంలోని గ్రామాల్లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తదితరులు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు

## ఎల్లమ్మ దేవాలయం బిజెపి శ్రేణుల పూజలు

**తొగుట, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లిలో శనివారం బిజెపి మహిళా మోర్చా అధ్వర్యంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు తిరిగి మరో సారి గెలుపొందాలని కోరుతూ ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. దుబ్బాక మరింత అభివృద్ధి చెందాలంటే రఘునందన్‌రావుతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో తోలుకంటి రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### పిఏసిఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి

**మిరుదొడ్డి, నవంబర్ 4, ప్రభాతవార్త:** డీసీసీబీ బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మిరుదొడ్డి పిఏసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి అన్నారు. శనివారం డైరీ ఫాం లబ్దిదారులు చక్క శామవ్వ, నీ బాగా ఏలకు డీసీసీబీ బ్యాంకు మంజూరు చేసిన రూ. 3 లక్షల 79 వేల చెక్కులను అయన దుబ్బాక డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ మహేందర్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజలింగారెడ్డి మాట్లాడుతూ రైతులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని అర్థికంగా ముందుకు రావాలన్నారు. రైతులు వ్యవసాయ సాగుతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం పాల ఉత్పత్తులకు డిమాండ్ ఉన్నందున డైరీల ద్వారా రైతులు అర్థికంగా ఎదగవచ్చని తెలిపారు.

## ఎన్నికల్లో అంతిమ విజయం బిఆర్ఎస్‌దే



బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తున్న పార్టీ శ్రేణులు

**బెజ్జంకి, నవంబరు 4, ప్రభాతవార్త :** త్వరలో జరిగే ఎన్నికల్లో అంతిమ విజయం బిఆర్ఎస్ పార్టీదేనని..నియోజకవర్గంలో మరో మారు రసమయి బాలకిషన్ గెలుపొందడం ఖాయమని ఎంపిపి లింగాల నిర్మల అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. బాలకిషన్‌తో నియోజక వర్గంమరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే మండలంలోని వీరాపూర్‌లో గ్రామ శాఖ అధ్యక్షులు మిట్టపల్లి మహేందర్‌రెడ్డి అధ్వర్యంలో నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమాలలో ఎంపిటిసి గెబిరే శారద, నాయకులు శ్రీనివాస్, సుధీర్‌రావు,రాజిరెడ్డి, రాజయ్య, భూమయ్య, తిరమ్, ప్రవీణ్, మనోజ్, సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల వాగ్వివాదం

### సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు

**బెజ్జంకి, నవంబరు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామ శివారులో రహదారిపై శుక్రవారం అర్థరాత్రి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రధాన నాయకులు వాగ్వివాదానికి తెరలేపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి మండల కేంద్రంలో పార్టీ నాయకులతో సమావేశం ముగించుకొని కారులో తన స్వగ్రామమైన లక్ష్మీపూర్‌కు బయలు దేరగా బెజ్జంకి, గూడెం గ్రామాల మధ్యలో కొంత మంది బిఆర్ఎస్ నాయకులు రత్నాకర్‌రెడ్డి వాహనం ముందుకు వెళ్లకుండా రోడ్డుపై తమ వాహనాలను నిలిపివేయగా వెంటనే రత్నాకర్‌రెడ్డి తమ నాయకులకు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వడంతో పదుల సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు చేరుకోగా పెద్ద గొడవకు దారి తీయడమే కాకుండా ఇరు పార్టీల నాయకులు పరస్పరం దూషణలకు దిగారని, గొడవ జరుగుతుందన్న విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరుపార్టీ నాయకులను చెదరగొట్టారని సమాచారం. ఏదేమైనా ప్రజలకు తమ నాయకత్వంతో అదర్శంగా నిలవాల్సిన నాయకులే ఇలా గొడవలకు దిగడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చేద్దాం




సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు వెంకటేష్‌బాబు

**సిద్దిపేట రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అర్డీఓ కార్యాలయంలో శనివారం ఎన్నికల వ్యయ పరిశీల కులు వెంకటేష్‌బాబు, రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు అధ్వర్యంలో ఎన్నికలకు సంబంధించిన మోడల్ కోడ్ అఫ్ కండక్ట్, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం, స్టాటిక్ సర్వేలైన్ టీం, వీడియో సర్వేలేన్సు టీం, వీడియో వ్యూయింగ్ టీం, అకౌంటింగ్‌లతో సమావే శం నిర్వహించారు. అన్ని బృందాలు ఎన్నికల నిబంధనల ప్రకారం నడుకోవాలని.. ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జరిగేలా చూద్దామన్నారు. సమమావేశంలో పోలీసు సిబ్బంది, ఎన్నికల సహాయ అధికారులు దిలీప్‌కుమార్, సంపత్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరిపంట కోత ప్రయోగం

**నిజాంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** నిజాంపేట మండలంలోని నందగోకుల్ గ్రామంలో శనివారం రోజున కొమ్మిడి లక్ష్మి వ్యవసాయ క్షేత్రంలో 1425 సర్వే నంబరులో వరి పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఐదు మీటర్ల మరియు పొడవు ఐదు మీటర్ల వెడల్పు అనగా 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వరి పంటను కోసి నూర్పిడి చేయగా 18.782 కిలో గ్రాముల దిగుబడి వచ్చింది. దీనిని బట్టి రైతుకి 28 నుండి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అంచనావేశారు. ఈ పంట కొత్త ప్రయోగాన్ని మెదక్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కృష్ణయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఉప గణాంక అధికారి వెంకటేశం మరియు మండల ప్రణాళిక గణాంక అధికారి సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.



వరి పంట ప్రయోగాన్ని అంచనా వేసిన అధికారులు



మాట్లాడుతున్న ఎమ్మెలేనఎం.భూపాల్‌రెడ్డిల

## రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కేసిఆర్ ప్రభుత్వమే : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, నవంబర్ 4 ప్రభాతవార్త:** ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమిన్మక్కులు చేసినా మళ్లి అధికారంలోకి రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మండల పరిధిలోని తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు యువకులు సైనికుల్లా పని చేయాలని అన్నారు. నియోజకవర్గంలో రుద్రారం గ్రామందళిత బందు పథకంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని గ్రామాన్ని 95 మందికి రూ.9కోట్ల 50 లక్షలతో ప్రతి ఒక్క దళిత కుటుంబాలకు దళిత బంధు పథకం లబ్ధిదారులకు అందజేయ డం జరిగిందన్నారు. ఎస్‌డీఎస్ నిధులతో రుద్రారం గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, భజన మండలి భవనం నిర్మించడం జరిగిందన్నారు. రైతుల కొరకు రైతు బీమా పథకం ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నా రు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా రూ.25 లక్షలతో ప్రహరీగోడ తదితర మరమ్మతులు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అర్థికి అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ ఒక్కరే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మనూరు మండల ఎంపీపీ అధ్యక్షులుకోంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, గ్రామ సర్పంచ్ సువర్ణ ప్రభాకర్, బోరంచ గ్రామ సర్పంచ్ కవిత పండరి, మనూరు మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కారెక్కిన కాంగ్రెస్ నాయకులు

### -కండువాలు కప్పిన చింత ప్రభాకర్



చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొండాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త:** మండలంలోని మల్కాపూర్, కుతుషియపేట గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో కారెక్కారు. కాంగ్రెస్ యువ నాయకులు కొత్తకాపు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన 70 మంది నాయకులకు (సత్యనారాయణ, దశరథ్, శ్రీనివాస్, అనిల్‌కుమార్, సమీ, ఆశు, ఉస్మాన్, రహేమాన్, సిద్దిక్, నాగేష్, వెంకటేశ్, రవి, జగన్, శాబీర్, మల్లేష్, అజ్మద్దీన్, గోపాల్, మహేష్ తదితరులకు చింత ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రజలకు అందుబాటులో లేకపోతుండటంతో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ గూటికి చేరుతున్నారని చింత ప్రభాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, అనిల్ కుమార్, సత్యం, శంభు, రాజాగౌడ్, మౌలానా, అర్షద్, ప్రభాకర్ గౌడ్, మ్యాకం విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు ప్రచారం



పట్టణంలో ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** పట్టణంలోని 19, 20, 21, 22వ వార్డులలో శనివారం బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింట్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, పార్టీ వార్డుల అధ్యక్షులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి ప్రభాకర్‌రెడ్డి దేవి రవీందర్



ఓటు వేయమని ఓటర్లను అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కొండపాక, నవంబర్ 4, ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన కెసీఆర్‌ను ఓటు వేసి మరోసారి గజ్వేల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్‌లు ఓటర్లను కోరారు. శనివారం కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్‌లో సర్పంచ్ కర్రోళ్ల కనకయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో అన్ని రంగాల్లో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సాగు, తాగు నీరు అందించి వలసలు లేని తెలంగాణగా మార్చరాని తెలిపారు. సాగు రాకతో ప్రజలు పంటలు బాగా పండిస్తు కుటుంబంతో ఎవరి గ్రామాల్లో వారు వలసలు వెళ్లకుండా సంతోషంగా జీవిస్తున్నరని తెలంగాణ తెచ్చిన మనకు మండలాన్ని ఇచ్చిన కేసీఆర్‌కు మన మందరం అండగా నిలుద్దామని పలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మంబర్ కొల సద్గుణ, మండల కో అప్షన్ మెంబర్ అజిమొద్దిన్, సర్పంచులు కిరణ్ కుమార్ చారి, బచ్చలి మహిపాల్, ధశరథం, కొల శ్రీనివాస్, ఎంపిటిసి భూములు గౌడ్, నాయకులు కొల రవీందర్, ప్యాక్స్ వైస్ చెర్మన్ అమరేందర్, మిట్టపల్లి రుషి, పావని కనకరాజు, ఈగ సా వ్మి, కందూరి ఐలయ్య, నరేందర్, ఉపేందర్, ఐలయ్య, కొంతం రాజు తదితర్రులు పాల్గొన్నారు.

## అందుబాటులో శనగ విత్తనాలు : ఏఓ వసంతరావు

**జగదేవ్‌పూర్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** శనగ పంట సాగు చేయాలనుకునే రైతులకు మండలకేంద్రమైన జగదేవ్‌పూర్‌లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగ పంట వేయడానికి అక్టోబర్, నవంబర్ 15వ తేదీ వరకు కాలం అనుకూలంగా ఉంటుందని అన్నారు.



సిఎం కెసిఆర్ ప్రజలకు నమస్కరిస్తుండగా గులాబీ పూల వర్షం కురిస్తున్న పార్టీ శ్రేణులు

## సిఎం కెసిఆర్‌కు కొనాయిపల్లి ఘన స్వాగతం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/నంగునూర్, నవంబరు 4, ప్రభాతవార్త:** నంగునూర్ మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి శనివారం విచ్చేసిన సిఎం కెసిఆర్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. రోడ్డు మార్గన కొనాయిపల్లి వెంకటేశ్వర అలయానికి సిఎం కెసిఆర్ చేరుకొగానే పెద్ద యెత్తున నినాదాలు చేశారు. అలయానికి చేరుకున్న సిఎం కెసిఆర్‌కు వేదాపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అలయంలో నామినేషన్ ప్రతాలను స్వామి వారి పాదాల ముందు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదాపండితుల అశీర్వాదం తీసుకొని నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. మంత్రి హరీష్‌రావు సైతం తన నామినేషన్ పత్రాలకు స్వామి వారి పాదాల ఎదుట పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బయటకు వచ్చిన సిఎం కెసిఆర్‌కు మహిళలు మంగళ హారుతులతో స్వాగతం పలికారు. అక్కడే ఉన్న ప్రజలకు సిఎం కెసిఆర్ నమస్కరిస్తుడంగా పార్టీ శ్రేణులు గులాబీ పూల వర్షం కురిపించారు. దేశీకినేత సిఎం కెసిఆర్, హ్యాట్రిక్ సిఎం కెసిఅర్ అంటూ నినాదాలు హోరెత్తించారు. తిరిగి రోడ్డు మార్గన సిఎం కెసిఅర్ ఎర్రవెల్లి ఫాం హౌస్‌కు వెళ్లిపోయారు. కాగా సిఎం కెసిఅర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారని అనుకున్న కేవలం నమస్కరం చేస్తూ వెళ్లిపోయారు. అయన వెంట మంత్రి హరీష్‌రావు, ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాలచారి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, సూడా చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్, సిద్దిపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య, అనాగోని లింగంగౌడ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



బిఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం

**బెజ్జంకి, నవంబర్ 4, ప్రభాతవార్త:** సిఎం కెసిఅర్ గొప్ప అలోచన విధానంతో రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే అదర్శమని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అధ్వర్యంలో కల్లెపల్లి, పెరుకబండ, బెజ్జ ంకి గ్రామాల్లోని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు యువకులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో పార్టీలో చేరిన వారికి అయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు సాగునీరు, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత సిఎం కెసిఅర్‌దేనని తెలిపారు. అలాగే నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,పార్టీ శ్రేణులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, కచ్చు చంద్రకళ, గుబెరి శారద, లక్ష్మణ్, రాజయ్య, తిరుపతిరెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**తొగుట, నవంబర్ 4, ప్రభాతవార్త:** కత్తి దాడిలో తీవ్ర గాయాలకు గురై హైదరాబాద్‌లోని యశోదా అసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సంపూర్ణ అరోగ్యంతో తిరిగి వచ్చి ఎన్నికల్లో విజయం సాధించాలని మండల పరిధిలోని వెంకట్రావుపేటలో వేణుగోపాలస్వామి, వెంకటేశ్వర దేవాలయంలో శనివారం మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభాకర్‌రెడ్డి అరోగ్యంతో తిరిగి రావాలని గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన ప్రభాకర్‌రెడ్డి గెలిచితీరుతారని తెలిపారు. బిజెపి అడ్డదారుల్లో గెలువాలని ప్రయత్నం చేస్తుంది కానీ ప్రజలు నమ్మె పరిస్థితుల్లో లేరన్నారు. అయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు శివయ్య, రాములు, పర్శరాములు, పెంటోజీ, లక్ష్మీనారాయణ,మోహన్‌రెడ్డి, రాజేష్, బాలయ్య, కనకరాజు,నరేష్‌కుమార్,గణేష్, శ్రీను పాల్గొన్నారు. కాగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎంపి ప్రభాకర్‌రడెడ్డి కోలుకుని ఎన్నికల్లో విజయం సాధించాలని అశీర్వదించారు.

## అందరం సమన్వయంతో పార్టీ గెలుపు కోసం కృషి చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో పార్టీ శ్రేణులమందరం కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని అ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. సిద్దిపేట పట్టణంలో శనివారం నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన అరు గ్యారెంటీ స్కీంలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేస్తే పూర్వవైభవం వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీ, కలీం, సతీష్‌గౌడ్, షాబుద్దీన్, గయాజుద్దీన్,వహాబ్, అజ్మత్,రషద్, మున్నా, సీతాబాలు, సాయిప్రతాప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దివినాయక ఆలయంలో బిజెపి అభ్యర్థి పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త:** మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్దివినాయక ఆలయంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రామ్‌చందర్ రాజనర్సింహా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న రామ్‌చందర్ రాజనర్సింహాను ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పార్టీ నాయకులతో కలిసి రాజనర్సింహా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సిద్ది వినాయక ఆలయంలో పూజలు చేస్తున్న బిజెపి అభ్యర్థి రామచందర్ రాజనర్సింహాల



ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్

## పట్టణ అభివృద్ధికి చింత ప్రభాకర్‌కు మద్దతు పలకాలి

**సదాశివపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వచ్చే శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌కు మద్దతు పలకాల్సిన అవసరం ఉందని మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ సూచించారు. శనివారం పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత 5ఏండ్ల కాలంలో కాలంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని ప్రజలకు గుర్తు చేశారు. అందరికి అందుబాటులో ఉండే చింత ప్రభాకర్‌కు ఈ మారు శాసన సభ మెట్లు ఎక్కేలా ఓట్లతో దీవించాలని వినతి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింత ఆనంద్, సున్నం కృష్ణ, కిరణ్, నల్ల జయరాం గౌడ్, ఎండి ఆయూబ్, ఇనాయిత్అలీ, ఎజాజ్, చింత ఆదర్శ్, కొత్తగొల్ల సోము, నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

### -కాంగ్రెస్‌లోకి మార్కెట్ కమిటి డైరెక్టర్, అనుచరులు



కాంగ్రెస్‌లోకి మార్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్ గౌడ్‌ను చేర్చుకుంటున్న జగ్గారెడ్డి

**సదాశివపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను అమలు చేసి ప్రజలను సుభిక్షంగా చేయడం తథ్యమని కాంగ్రెస్ అభ్యర్థి, సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 5వందల మంది బ్యాల్ కాంగ్రెస్ అధ్యక్షులు గడీల రామ్‌రెడ్డి, మండల అధ్యక్షులు సిద్దన్నల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా జగ్గారెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ హయాంలో ప్రతి కుటంబానికి అన్యాయం జరిగిందన్నారు. ఇంట్లో నలుగురికి పెన్షన్‌లు ఉంటే రత్తు చేసి ఒకరికే పెన్షన్ ఇవ్వడం, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, రేజింతల్ మాజీ సర్పంచ్, నాయకులు ఆశిరెడ్డి, చంద్రయ్య, సత్యానారాయణ, చంగ్రౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లయ్య, మల్లేశం, అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ ధ్వంసం-గ్రామస్థుల నిరసన



ముక్తాపూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**నాగల్‌గిద్ద, నవంబరు 4, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్ గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే పైప్‌లైన్‌ను నీమ్స్ బోరు సంస్థ వారు ధ్వంసం చేశారని మండిపడుతూ శనివారం నిరసనకు పూనుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామానికి బోరు నుంచి పైప్‌లైన్ ద్వార తాగునీరు సరఫరా అవుతాయని, పైప్‌లైన్‌ను ధ్వంసం చేయడంతో గ్రామానికి నీరు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధ్వంసం అయిన పైప్‌లైన్‌ను వెంటనే మరమ్మత్తులు చేసి గ్రామానికి తాగు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

**బెజ్జంకి, నవంబరు 4, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుంచి చేరుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుంది. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి అధ్వర్యంలో బిఎస్‌పి మండల ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీనివాస్, నరేష్, మున్నూరు కాపు సభ్యులు అయా గ్రామాల వార్డు సభ్యులు పార్టీలో చేరగా నియోజకవర్గం ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో అహ్వానించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. కాంగ్రెస్ పథకాలను సోషల్ మీడియా ద్వారా కో-అర్డినేటర్ దోనె వెంకటేశ్వరరావు ముందు ఉండడంతో అయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుపై దృష్టి సారించేలా చూడండి

### -పోషకుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులు

**న్యాల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు సచ్చిదానంత్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సెల్ ఫోన్లు, సైకిల్ మోటార్లు ఇవ్వకుండా ఉండాలని సూచించారు. 10 పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించేలా తగ చర్యలు తీసుకోవాలన్నారు. 10వ తరగతి విద్యార్థి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని గుర్తు చేశారు. విద్యార్థులు పాఠశాలకు సమయసారిణి ప్రకారం వెళుతున్నారా లేదా గమనించాలన్నారు. క్రమ శిక్షణతో విద్యను అందుకుంటే భవిష్యత్తు బంగారు మయం కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ఓంకార్ స్వామి, సంగీత, జ్యోతి, పోషకులు పాల్గొన్నారు.


చీకోడ్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

## బిఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకు మరో మారు బిఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టబెట్టాల్సిన అసవరం ఉందని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు పి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో పార్టీ ముఖ్యనాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. పద్మాదేందర్‌రెడ్డికి మరో మారు అవకాశం ఇవ్వాల్సిన అసవరం ఉందని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు విశ్వక్‌రెడ్డి, వడ్ల కుబేర్, చంనరదం బాబా గౌడ్, తిరుపతిరెడ్డి, నారాయణ రెడ్డి, జైపాల్‌రెడ్డి, బాలయ్య, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల పాదయాత్ర


పాదయాత్రగా బయలు దేరిన చింత సాయినాథ్ యువసైనం

**సదాశివపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌కు ఆశీర్వదించాలని వినతి చేస్తూ శనివారం చింత సాయినాథ్ యువసైనం నాయకులు సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో వందల మంది నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలు దేరారు. సదాశివపేట పట్టణంలోని చింత ప్రభాకర్ ఇంటి నుంచి నాయకులు ప్రాదయాత్రను నిర్వహించగా చింత ప్రభాకర్ జండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ అధికారంలో లేకున్నా నియోజకవర్గ అభివృద్ధికి చింత ప్రభాకర్ ఎనలేని కృషి చేశారన్నారు. చింత ప్రభాకర్‌కు భారీ మెజార్టీ కొరకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పాదయాత్ర గణేష్‌గడ్డ వద్ద ఆలయంలో తొలి పూజలు అందుకునే పార్వతీ దేవి తనయుడి ఆలయంలో నాయకులు చింత ప్రభాకర్‌కు ఆశీర్వచనాలు చేయాలని వేడుకుంటూ నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాదయాత్రలో చింత సాయినాథ్, యువ సైనం బాధ్యులు గురు, నరేందర్‌రెడ్డి, సురేష్, చంద్రారెడ్డి, అశ్విన్, రాజ్‌కుమార్, నరోత్తంరెడ్డి, నరేష్, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే సైనికుడిగా సేవలందిస్తా
### బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చింత ప్రభాకర్

**సదాశివపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** మండలంలోని కోనాపూర్ గ్రామంలో సర్పంచ్ శోభారాణి సంగమేశ్వర్, నాగులపల్లి సర్పంచ్ నాగేష్, అరూర్ కుఆర్ మలిగిరి పేట బలవంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారాన్ని కోలాటాలు ఆడుతూ, భోనాలు తీస్తూ ర్యాలీగా వచ్చి నాయకులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూద గత 5ఏండ్లలో తన ఆధ్వర్యంలో కొనసాగిన అభివృద్ధిని చూసి ప్రజలు తనకు ఆశీర్వాదం పలకాని వినతి చేశారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చింత ప్రభాకర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, రాష్ట్ర నాయకులు ఆత్మకూర్ నగేష్, నాయకులు శివరాజ్ పాటిల్, మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయు లు, ఎంపిటిసి సత్యనారాయణ యాదవ్, అలం లలిత పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ : జెడ్‌పిటిసి


కారు గుర్తుకు ఓటు వేయాలని తెలుపుతున్న జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్

**వర్గల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** నిరుపేదలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వర్గల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి పథకాన్ని పేదలకు అందేలా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సిఎం కెసిఆర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్, గణేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేపిటీ నాలెడ్జ్ అసైన్మెంట్ టెస్ట్‌లో విద్యార్థుల సత్తా

**సిద్దిపేట అర్బన్, నవంబరు 4, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కేపిటీ నాలెడ్జ్ అసైన్మెం ట్ టెస్ట్‌లో సత్తా చాటారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కేపిటీ నాలెడ్జ్ అసైన్మెంట్ టెస్ట్‌లో సత్తా చాటడంతో ప్రిన్సిపల్ జ్యోతిరెడ్డి శనివారం విద్యార్థులను అభినందించారు.

### ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ ఫండ్ ప్రారంభం

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్‌కు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్ ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ట్రాన్స్ పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ ఫండ్ ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ట్రాన్స్ పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లుగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆతిత్య బిర్లా సన్‌లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ రవాణా లాజిసిక్స్ రంగం పదుంరులకు అనేక అవకాశాలను అందిస్తుంది.

# పంజా విసరగలడా


బిజెపి అభ్యర్థి పంజా విజయ్

**చిన్నశంకరంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** మెదక్ రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు గెలుపే లక్ష్యంగా ప్రచార జోరును కొనసాగిస్తుండగా సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావులు ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. దీంతో నియోజకవర్గ రాజకీయం వేడెక్కింది. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగిపోతున్న తరుణంలో ఆలస్యంగా భాజాపా అభ్యర్థిని ప్రకటించడంతో నియోజకవర్గ బిజెపి కార్యకర్తల్లో కొద్దిగా నిరుత్సాహం నెలకొంది. బిజెపి అధిష్టానం మూడు రోజుల క్రితం మెదక్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పంజా విజ య్‌ను అనూహ్య రీతిలో నియమించింది. నియోజ కవర్గం నుండి బిజెపి నుండి పోటీలో నందా రెడ్డి, తాళ్ళపల్లి రాజశేఖర్, నందు జనార్ధ న్‌రెడ్డిలు పోటీ పడినప్పటికి పంజా విజయ్‌ని ఎం పిక చేయడం తో నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా మారే అవకాశం ఉంది. అయితే నందా రెడ్డికి టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేశా రు. నిన్న మొన్నటి వరకు అభ్యర్థిని ప్రకటించ పోవ దంతో బిజెపి నాయకులు, కార్యకర్తలు తీవ్రనిరుత్సా హానికి లోనయ్యారు. దీంతో ఈ ఎన్నికల ప్రచారంలో బిజెపి వెనుకపడింది. ఎన్నికల్లో సవాళ్లు విసురుతూ అభ్యర్థులు ప్రచారాన్ని వేడెక్కిస్తున్నారు. చివరి క్షణం వరకు భాజాపా అభ్యర్థిని ప్రకటించపోవడంతో కొన్ని గ్రామాలలో పార్టీ కార్యకర్తలు ఆందోళన చెంది ఇతర పార్టీలకు వెళ్లిపోయారు. పంజా విజయ్ 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి జడ్పీటీసీ సభ్యుడిగా పోటీ చేసి విజయం సాధించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి, రాజకీయాల్లోకి చేరాడు. ఎమ్మెల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డి వర్గంలో ఉన్నప్ప టికి మనస్పర్ధలతో కొన్ని నెలల క్రితం అనూహ్యరితిలో పార్టీని వీడీ భాజాపా ఖండువా కప్పుకున్నాడు. నియో జకవర్గ ఎన్నికల ప్రచారం వెడెక్కుతుండగా పంజా విజయ్ ప్రచార జోరు ఎలా సాగిస్తారో వేచిచూద్దాం.


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు

## బిఆర్ఎస్‌కు దోచుకోవడం.. దాడుకోవడమే తెలుసు
### -మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు

**పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి దోచుకోవడం, దాచుకోవడమే తెలుసని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు ఆరోపిం చారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని కొత్తపల్లి, నార్సింగి, బాచారం, చిత్రియాల్, తమ్మాయిపల్లి, అమ్రియతండా, దౌలపూర్, పొడ్చెన్‌పల్లి తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రోహిత్‌రావు మాట్లాడుతూ 10 ఏండ్లు పాలించి ప్రజలకు ఒరగబెట్టింది ఏమిటో ప్రకటించాలని బిఆర్ఎస్‌కు దిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామాభివృద్ధి చేస్తామని ఓట్లు వేయించుకుని చేసిన అభివృద్ధి ఎక్కడన్నారు. 5 ఎకరాలు ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థికి ఈ నాడు వేల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కమీషన్‌ల పాలన బిఆర్ఎస్‌దని, సేవకుల పాలన కాంగ్రెస్ దన్నారు. సిద్దిపేటకు ఇచ్చిన ప్రాధాన్యత మెదక్‌కు ఎందుకు ఇవ్వడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. కాంగ్రెస్‌లో చేరిన 150 మంది కార్యకర్తలకు రోహిత్‌రావు పార్టీ కందువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల పరిషత్ కో-ఆప్షన్ స్యులు గౌస్ పాషా, మార్కెట్ కమిటి డైరెక్టర్ దోమకొండ కిషన్‌రెడ్డి, నాయకులు ఉమామహేశ్వర్, మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప , స్థానిక ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, నాయరకులు నేరేందర్‌గౌడ్, సత్యగౌడ్, సంగమేశ్వర్, బాపురెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాము, రమేష గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో ధ్వజ స్థంభం ప్రతిష్ట
### పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత త్రిష దామోదర్


రెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత త్రిష దామోదర్

**అల్లాదుర్గం, నవంబరు 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో శనివారం హనుమాల్ ఆలయంలో ధ్వజస్థంభం ప్రతిష్ట పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. పూజా కార్యక్రమాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా తనయ త్రిష దామదర్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాం, సదానందం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు అభిలాష్, రెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, సర్పంచ్ సాయిరెడ్డి, నాయకులు కర్రెల్లి బేతయ్య, మర్కరాములు, శుక్రుబాయ్, కురుమ నాగయ్య, శేఖర్, హనుమయ్య, సాబీర్, జయపాల్, ఇమ్రాన్, రవి, పాండు, కలీం, అజాం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ విజయం సిఎం కెసిఆర్‌దే
### -మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్


అక్కారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును గజ్వేల్ నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో గ్రామ సర్పంచ్ గునిశెట్టి బాల్‌చంద్రం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన కెసిఆర్ పాత్ర కీలకం కానుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయంపై ఆధారపడే రైతులకు 24 గంటల కరెంటు అందిస్తున్నట్లు తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఆకలి చావులు ఉండేవి, రైతుల ఆత్మహత్యలు ఉండేవని, నేడు కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో మూడు పూటలు కడుపునిండా నింపుతున్న ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. నేటికీ బిజెపి పాలిత ప్రాంతాల్లో ప్రజల ఆకలిచావులు కొనసాగు తున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కితాబిచ్చారు. అనంతరం ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటువేసి కెసిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ జేజల వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణాగౌడ్, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకటనర్సింహ్మారెడ్డి, రఘుప తిరెడ్డి, చిన్నమల్లయ్య, భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, చంద్రం, శివకుమార్, మోహన్‌బాబు, రామాగౌడ్ పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, సిర్గాపూర్, నవంబర్ 4 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి మరో సారి అవకాశం ఇచ్చి భారీ మోజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సిర్గాపూర్ మండల పరిధిలోని చందర్‌తండా పంచాయతీ పరిధిలోని వాలు తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు, వైస్ ఎంపీపీ పరగ్‌బాయి మాధవరావు, బొక్కస్‌గామ్ పీఏసీఎస్ చైర్మన్ గుండు వెంకట్‌రాములు, సర్పంచ్ రాంసింగ్, ఉప సర్పంచ్ తోప, గ్రామ పార్టీ నాయకులు, శంకర్‌నాయక్, మోతిరాం, పుల్‌సింగ్, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి


మాట్లాడుతున్న బిజెపి అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి

## క్షణికావేశంలో పార్టీ వీడకండి
### బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి

**హుస్నాబాద్, నవంబరు4, ప్రభాతవార్త :** ఎన్నో ఏండ్లుగా బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులు క్షణికావేశంలో పార్టీని వీడవద్దని ఆ పార్టీ హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు దేశంకోసం, ధర్మం కోసం పనిచేస్తూ దేశమే మన కుటుంబంగా భావించి ఇన్ని రోజులు పని చేశారని హుస్నాబాద్ అసెంబ్లీ టికెట్టు రాకపోవడంతో మనస్తాపానికి గురై బూటకపు హామీలు ఇచ్చే కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రలోబాలకు లొంగి పార్టీని వీవద్దని అధిష్టానం ఈ ప్రాంతంలో గెలుపొందే బలమైన నాయకులకే టికెట్టు కేటాయింపు కొరకు ఆలోచన చేస్తుందని వచ్చే ఎన్నికల్లో హుస్నాబాద్ గడ్డపై ఎగిరేది బిజెపి జెండానే అని ధీమా వ్యక్తం చేస్తూ నాయకులు ఎవరూ పార్టీ వీడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు, మండల అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, ఖమ్మం వెంకటేశం, గొల్లపల్లి వీరాచారి, లక్ష్మీనారాయణ, చిరంజీవి, శ్రీనివాస్‌రెడ్డి, పృధ్వీరాజ్ పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు పరాభవం తప్పదు
### -బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి భారీగా చేరికలు


బిజెపిలో చేరిన వారితో ఈటల రాజేందర్, గాడిపల్లి భాస్కర్

**గజ్వేల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు గజ్వేల్‌లో ఓటమి తప్పదని హుజూరాబాద్ ఎమ్మెల్యే, గజ్వేల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామానికి చెందిన సుమారు 100 మంది యువకులు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి బిజెపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని, గత పది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. కెసిఆర్ పాలన నియోజకవర్గ ప్రజలకు నచ్చడంలేదని, ఆయనపై అసంతృప్తిగా ఉన్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మల్లన్నసాగర్ భూనిర్వాసితులు, వర్గల్ మండలంలో ప్రభుత్వానికి భూమి ఇచ్చిన బాధితులు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులు అందరూ సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడించి తీరుతామని అన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు అనూఫ్ ఉన్నారు.

## ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు : ఎమ్మెల్సీ


20వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మవద్దని, సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి జరిగిందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిగుప్త పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయమని, ఈ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. కెసిఆర్ ప్రత్యేక కృషి ఫలితంగానే ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడం జరిగిందని, దేశానికే మన రాష్ట్ర రైతులు అన్నం పెట్టే స్థితికి చేరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మహిళా నాయకులు ఉమ, వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్, మోచి ప్రభాకర్, ల్యాబ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న పొన్నం

**హుస్నాబాద్‌టౌన్, నవంబరు4, ప్రభాతవార్త :** శుక్రవారం రోజున భారతీయ జనతాపార్టీకి రాజీనామా చేసిన పార్టీ సీనియర్ నాయకులు, గిరిజన మోర్చ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నునావత్ మోహన్‌నాయక్‌తో పాటు బిజెపి అక్కన్నపేట మండల ఉపాధ్యక్షులు దాసరి కృష్ణ, పిట్టల శ్రీకాంత్‌లు శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ,కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరగా వీరికి పొన్నం ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ప్రతీ నాయకునికి కాంగ్రెస్‌లోకి రావాలని పిలుపునిచ్చారు. వచ్చిన వారికి తగిన పదవులు ఉంటాయన్నారు.

### కొన్ని గంటల్లోనే ఫర్నిచర్ రూపాన్ని మార్చవచ్చు

ఫెవికాల్ రిలామ్‌ను ఉపయోగించి మీరు ఇప్పుడు లామినేట్‌పై లామినేట్‌ను అతికించవచ్చు. తద్వారా ఫర్నిచర్ రినోవేషన్ ప్రక్రియను కూడా కేవలంకొన్ని గంటల్లోనే సులభతరం చేయ వచ్చు. ఫెవికాల్ రిలామ్‌ను ఉపయోగించి పాత లామినేట్‌పై నేరుగా కొత్త లామినేట్‌నుఅతికించవచ్చు. మరియు పాత ఫర్ని చర్ రూపాన్ని రాత్రిపూట మార్చవచ్చు. తద్వారా వాటిని వైబ్రెంట్ మరియు స్టైలిష్‌గా చూడవచ్చు. అంటుకునే సొ ల్యూషన్స్‌లో విశ్వసనీయమైన పేరు ఫెవికాల్ రెలామ్ మీ ఫర్నిచర్‌ను మార్చడానికి అనేక రకాల అవకాశాలను అం దిస్తుంది. మీరు మీ పాత చెక్క కుర్చీలకు ఆధునిక టచ్ ఇవ్వా లనుకున్నా లేదా అలసిపోయినట్లుగా కనిపించే కాఫీ టేబుల్‌ని అలంకరించాలనుకున్నా ఫెలికాల్ రెలామ్ నమ్మదగిన మరి యు ఉపయోగించడానికి సులభమైన పరిష్కారం అంది స్తుంది.


అవతార్ మెహెర్‌బాబా ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

## అవతార్ మెహర్‌బాబా భవనం ప్రారంభోత్సవం
### రెండు రోజులపాటు జరగనున్న ఉత్సవాలు

**రామాయంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన అవతార్ మెహర్ బాబా భవనాన్ని బాబా ప్రేమికుల మధ్య శనివారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం చేసుకున్నారు. స్థానిక నాగేశ్వర దేవాలయం సమీపంలో బాబా ప్రేమికులందరి ఆర్థిక సహాయ సహకారంతో బాబా భవనాన్ని సర్వాంగ సుందరంగా కట్టుకున్నారు. శనివారం నుండి ఆదివారం సాయంత్రం వరకు నూతన భవనంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన బాబా ప్రేమికులతో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. అవతార్ మెహర్‌బాబా భవనాన్ని ఆంధ్ర కేంద్ర అధ్యక్షులు బి.రామకృష్ణయ్య ప్రారంభించారు. మెహర్ ప్రసాదు రాజు చేతుల మీద సప్తవర్ణ పతాకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జనార్ధన్‌రావు, మెహెర్‌నాథ్ కల్బూరి, శ్రీధర్, ఇందూరి రామాగౌడ్, శ్రీశైలం, తోట శ్రీను, బాబా సెంటర్ కార్యదర్శి కే.రామచంద్రగుప్తా, బాబా ప్రేమికులు కందుకూరి నరసింహులు, తోట కిరణ్, ఏలూరి రవీందర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఉదయం పుర వీధుల ద్వారా సహవాస ప్రాంగణానికి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బాబాకు ,పూలమాల సమర్పణతో బాబా ప్రార్థనగీతం, స్వాగత గీతం ఆలపించారు.

## బిజెపిలో చేరండి బిఆర్ఎస్‌కు బుద్ది చెబుదాం
### బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్


బిజెపిలో చేరిన వారితో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

**ములుగు, నవంబర్ 4 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో నియంత పాలనను అంతమొందించేందుకు పలు పార్టీల నాయకులు బిజెపి పార్టీలో చేరడానికి స్వచ్చందంగా తరలిరావడంతో ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీకి బుదినద చెప్పే సమయం ఆసన్నమైందని గజ్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శనివారం ములుగు గ్రామానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు శామీర్‌పేటలోని ఈటల రాజేందర్ నివాసంలో ఆరె పెంటయ్య ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో విద్యావంతులకు కెసిఆర్ ప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత బిజెపి పార్టీ తీసుకుంటుందన్నారు. బిజెపి పార్టీకి గెలుపు కోసం యువత సైనికులుగా పనిచేయాలని ఆయన కోరారు. వారి వెంట శ్రీకాంత్, అశోక్, గుర్రాల కరుణాకర్, లింగ భాను, నరేష్, మురళీకృష్ణ, రాజు, నాగేష్, బాల్‌రాజు, రవి, శ్రీనివాస్ ఉన్నారు.

## కెసిఆర్‌తోనే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి
### -ముఖ్యమంత్రి కావాలా... ఎమ్మెల్యే కావాలా...
### -జిల్లా యూత్ వింగ్ నాయకుడు ఆలేటి సంతోష్‌రెడ్డి


బజ్జీల బండి వద్ద ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**జగదేవ్‌పూర్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** గత ప్రభుత్వాలు 60 సంవత్సరాలుగా పాలించి ఏమి వెలగబెట్టారని, ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం, గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని జిల్లా యూత్ వింగ్ నాయకుడు ఆలేటి సంతోష్‌రెడ్డి అన్నారు. శనివారం బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా మండలకేంద్రమైన జగదేవ్‌పూర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి సిఎం కెసిఆర్‌ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ప్రతిపక్షా ల కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని, నియోజకవర్గానికి కేవలం ఎమ్మెల్యే అయితే ఇన్ని సంవత్సరాలు ఏమి అభివృద్ధి జరిగిం దని ప్రజలు ఆలోచిస్తున్నారని, ముఖ్యమంత్రి కెసిఆర్ అయ్యాక నియోజకవర్గం రూపురేఖలు మారి పల్లెలన్నీ పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజలు ఇతర పార్టీ నాయకులకు ఓట్లు వేస్తే కేవలం ఎమ్మెల్యేలు అవుతారని, అదే బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. అభివృద్ధికి అడ్డం పడే ఎమ్మెల్యేలు కావాలా, అభివృద్ధి చేసే ముఖ్యమంత్రి కావాలో ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**తొగుట, నవంబరు 4, ప్రభాతవార్త :** బిఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మి మరో సారి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చందాపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, వెంకట్రావుపేట, లింగాపూర్, బంజారుపల్లి గ్రామాల్లో అయన శనివారం పర్యటించి మాట్లాడారు. 10 యేండ్ల పాలనలో బిఆర్ఎస్, 9 యేండ్ల పాలనలో బిజెపి ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. బిఆర్ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రాని అప్పుల కుప్పగా మార్చి కెసిఆర్ కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారని ఆరోపించారు. స్వర్గీయ ముత్య ంరెడ్డి అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం అరు గ్యారెంటీ స్కీంలను అమలు చేస్తుందన్నారు. పార్టీ నాయకులు అక్కం స్వామి, నరేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కొంగరి నర్సింలు, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచంలోనే అతిపెద్ద సిపివిసి రెసిన్ ప్లాంట్

స్పెషాలిటీ కెమికల్స్లో అంతర్జాతీయంగా అగ్రగామి అయిన లుబ్రిజోల్ ఆదిత్యా బిర్లా గ్రూప్‌కు చెందిన ప్రతిష్టాత్మక కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 100,000 మెట్రిక్ టన్నుల సిపివిసి రెసిన్ ప్లాంట్‌ను భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రం విలాయత్‌లో మొదటి దశను ప్రారంభించేందుకు భూమి పూజ చేశారు.